## 11. రవాణా మరియు సమాచార సాధనాలు:




1. బ్రాడ్‌గేజి రైలుపట్టాల మధ్యదూరం **1.69** మీ/**169** సెంటీ మీటర్లు.
2. మొదటి రైలు మార్గం (34 కిలోమీటర్లు) మనదేశంలో 1853 లో డల్హౌసి కాలంలో **ముంబాయి** నుండి **థానా** వరకు వేయబడింది.
3. తూర్పు మరియు ఆగ్నేయ రైల్వే మండల ప్రధాన కేంద్రం **కలకత్తా.**
4. దక్షిణ రైల్వే మండలం ప్రధాన కేంద్రం **చెన్నై.**
5. దక్షిణ – మధ్య రైల్వే మండల ప్రధాన కేంద్రం **సికింద్రాబాద్.**
6. పశ్చిమ రైల్వే మండల ప్రధాన కేంద్రం **ముంబై.**
7. ఉత్తర రైల్వే మండల ప్రధాన కేంద్రం **న్యూఢిల్లీ.**
8. ఈశాన్య రైల్వే మండల ప్రధాన కేంద్రం **గోరఖ్ పూర్.**
9. ఈశాన్య సరిహద్దు రైల్వే మండల ప్రధాన కేంద్రం **మాలిగావ్ (అస్సాం)**
10. రైలు మర్గాలు లేని రాష్ట్రాలు **మేఘాలయ, సిక్కిం.**
11. భారత రైల్వేల ముందున్న సవాళ్ళు **1. విద్యుద్దీకరణ, 2. గేజ్ మార్పిడి.**
12. భారతదేశంలో పొడవైన జాతీయ రహదారి **7 వ నంబరు.** (2325 కి. మీ.)
13. సరిహద్దు రహదారుల అభివృద్ధి సంస్థ **1960** సం.లో స్థాపించారు.
14. మనదేశంలో రోడ్లు ఎక్కువ లేదా రహదారి మార్గాల సాంద్రత ఎక్కువగా గల రాష్ట్రం **మహారాష్ట్ర.**
15. ప్రపంచంలో ఎత్తైన రోడ్డు భారత్‌లో హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి నుండి జమ్మూ కాశ్మీర్ లోని లేహ్ వరకు కలదు.
16. దక్షిణ భారతదేశంలో **బకింగ్ హామ్ కాలువను** జలరవాణా మార్గంగా ఉపయోగిస్తారు.
17. బకింగ్‌హాం కాలువ **ఆంధ్ర ప్రదేశ్ – తమిళనాడు** రాష్ట్రాల మధ్య ఉంది.
18. వెనుక జలాలు మరియు లాగూన్లు **కేరళ** రాష్ట్రంలో ఉన్నాయి.
19. దేశీయ విమానాలను నడుపు సంస్థ **ఇండియన్ ఎయిర్ లైన్స్.**
20. అంతర్జాతీయ విమానాలను నడిపే సంస్థ **ఎయిర్ ఇండియా లిమిటెడ్.**
21. ప్రపంచంలో ఎక్కువ తపాలా కార్యాలయాలు **భారతదేశము**లో కలవు.
22. **మెట్రో ఛానల్** భారతదేశం లోని ఆరు ప్రధాన మెట్రో పాలిటన్ నగరాలను కలపడానికి ఉద్దేశించినది.
23. **రాజధాని ఛానల్** న్యూఢిల్లీని అన్ని రాజధానులతో కలపడానికి ఉద్దేశించినది.
24. **గ్రీన్ ఛానెల్** స్థానిక ఉత్తరాల బట్వాడా కొరకు ప్రవేశ పెట్టారు.
25. **బిజినెస్ ఛానల్** పిన్‌కోడ్ వేసిన వ్యాపార ఉత్తరాల కొరకుప్రవేశపెట్టారు.
26. **ఉపగ్రహ ఛానల్** మనియార్డర్‌ల బట్వాడా వేగవంతం చేయడానికి ఉద్దేశించినది.
27. **ఎలక్ట్రానిక్ మెయిల్/ ఈ– మెయిల్** ఆధునిక సమాచార సౌకర్యం.
28. 1994 టెలీకమ్యూనికేషన్ విధానం **ప్రైవేటు పెట్టుబడిని** ప్రతిపాదించింది.
29. **IAAI :** International Airport Authority of India
    భారత అంతర్జాతీయ విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ.
30 **TRAI :** Telecom Regulatory Authority of India
    భారత టెలికాం రెగ్యులేటరీ సంస్థ.
31. **PIN CODE:**Postal index number code
    పోస్టల్ ఇండెక్స్ నంబర్ కోడ్.






















**ప్రశ్నలు – జవాబులు**

**1. వివిధ రవాణా సాధనాలను పేర్కొనుము?**

జ. **రవాణా సాధనాలు:**

రవాణా సాధనాలు నాలుగు రకాలు. అవి.

1. రోడ్డు మార్గాలు.
2. రైలు మార్గాలు.
3. జల మార్గాలు.
4. వాయు మార్గాలు.





ముంబాయి థానే ల మధ్య 16 April 1853 ప్రారంభించిన మొదటి పాసింజర్ రైలు (Original photo)

K. S. BOOKS BY K. SURESH - 9441775926

**2. భారత రైల్వేలు ఎదుర్కొంటున్న సవాళ్ళు ఏవి?**

**జ. భారత రైల్వేలు ఎదుర్కొంటున్న సవాళ్ళు**

భారత రైల్వేలు ఎదుర్కొంటున్న సవాళ్ళు ప్రధానంగా రెండు. అవి

1. విద్యుదీకరణ.
2. గేజ్ మార్పిడి.







**3. రైలు మార్గాల నిర్మాణానికి అనుకూల అంశాలు ఏవి?**

**జ. రైలు మార్గాల నిర్మాణానికి అనుకూల అంశాలు**

1. సమతల స్థలాకృతి.
2. అధిక జనసాంద్రత.
3. వాణిజ్య కేంద్రాలు.
4. వ్యవసాయ, ఖనిజ, పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రాలు.







**4. వివిధ ప్రసార సాధనాలను పేర్కొనుము?**

**జ. ప్రసార సాధనాలు**

1. తపాలా.
2. టెలిగ్రాఫ్.
3. టెలిఫోన్.
4. వైర్‌లెస్.
5. ఫ్యాక్స్.
6. ఈ–మెయిల్.
7. ఇంటర్నెట్ మొదలైనవి ముఖ్యమైన ప్రసార సాధనాలు.

**5. భారతదేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు ఏవి?**

**జ. భారతదేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు**

**భారతదేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలు ప్రధానంగా ఆరు.**

1. ముంబాయి.
2. కలకత్తా
3. ఢిల్లీ.
4. చెన్నై
5. తిరువనంత పురం
6. హైదరాబాదు




**6. రోడ్డు రవాణా వల్ల కలుగు ప్రయోజనాలేవి? లేదా రైల్వేలతో పోలిస్తే రోడ్డు రవాణా ఎందువల్ల మెరుగైనది?**

జ) **రోడ్డు రవాణా వ్యవస్థ వల్ల కలుగు ప్రయోజనాలు:**

1. **నిర్వహణ సులభం :**
   రోడ్డు రవాణా నిర్వహణ రైలు మార్గాల నిర్వహణ కన్నా సులభం.
2. **పెట్టుబడి తక్కువ:**
   రోడ్ల నిర్మాణ ఖర్చు తక్కువ.
3. **స్వల్ప దూరాలకు అనుకూలం:**
   రోడ్డు రవాణా స్వల్ప దూర ప్రయాణాలకు అనుకూలం.
4. **మారుమూల ప్రాంతం రవాణాకు అనుకూలం:**
   మారుమూల ప్రాంతాల నుండి రవాణా చేయుటకు రోడ్డు రవాణా అనుకూలమైనది.
5. **కొండ ప్రాంతాలనందు అధిక ప్రాధాన్యత:**
   ఎత్తైన పర్వత ప్రాంతాలలో రోడ్డు ద్వారా మాత్రమే రవాణా చేయగలం.
6. **త్వరగా చెడిపోయే పదార్థాల రవాణాకు అనుకూలం:**
   త్వరగా చెడిపోయే సరుకులను వెంటనే మార్కెట్లకు తరలించడానికి రోడ్డు మార్గాలు ఎంతో ఉపయోగపడతాయి.
7. **ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం:**
   రైలు మార్గాల మాదిరి కాక రోడ్లను ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు పోటాపోటీగా నిర్వహించవచ్చు.
8. **ఉపాధి అవకాశాలు ఎక్కువ:**
   రోడ్డు రవాణా నిర్మాణం నందు, నిర్వహణ యందు ఉపాధి అవకాశాలు ఎక్కువ.
9. **రవాణాలో వేగం:**
   సరుకుల రవాణాకు చాలా వేగంగాను, అనుకూలంగాను వుంటుంది.
10. ఇంటి నుండి పొలాలకు, పొలాల నుండి ఇంటికి వ్యవసాయ ఉత్పత్తులు తరలించడానికి అనుకూలంగా వుంటుంది.
11. వీటి ద్వారా లెక్కలేనన్ని పట్టణాలను, గ్రామాలను, ఫ్యాక్టరీలను కలపవచ్చు.








**7. రవాణా ప్రసారసాధనాలు ఒక దేశ జీవనాడులు అని ఎందుచే పిలువబడుతున్నాయి?**

**రవాణా ప్రసారసాధనాలు – దేశ జీవనాడులు**

1. రవాణా వ్యవస్థ వల్ల దేశంలో సాంస్కృతిక సమైక్యత సాధించబడును.
2. సాంఘిక, ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతాయి.
3. వివిధ ప్రాంతాల ప్రజల మధ్య సహకారం పెంపొందును.
4. ఆహార ధాన్యాలు, ఇతర వస్తువులను ఉత్పత్తి కేంద్రాలనుండి పంపిణీ చేసేందుకు దోహదం చేస్తాయి.
5. ఖనిజాలు, పరిశ్రమలు అభివృద్ధికి రవాణా తోడ్పడుతుంది.
6. దేశీయ మరియు విదేశీ వాణిజ్యాన్ని పెంపొందిస్తుంది.
7. నగరాలు, పట్టణాలు ఆవిర్భావానికి, పెరుగుదలకు సహకరిస్తాయి.
8. దైనందిన రాకపోకలను సాగించడానికి తోడ్పడుతాయి.
9. ప్రకృతి వైపరీత్యాలలో రవాణా సాధనాలు తప్పనిసరి.
10. దేశ మనుగడకు మంచి రవాణా సాధనాలు తప్పనిసరి.
11. కావున రవాణా ప్రసారసాధనాలు ఒక దేశ జీవనాడులు అని పిలువబడుతున్నాయి.










## రైల్వే మండలం – ప్రధాన పరిపాలనా కేంద్రాలు

| రైల్వే మండలం | ప్రధాన పరిపాలనా కేంద్రం |
|---|---|
| తూర్పు | కోల్ కతా |
| పశ్చిమ | ముంబై (చర్చి గేట్) |
| ఉత్తర | ఢిల్లీ |
| దక్షిణ | చెన్నై |
| మధ్య | ముంబై (విక్టోరియా టెర్మినల్) |
| తూర్పు మధ్య | హాజీపూర్ |
| పశ్చిమ మధ్య | జబల్ పూర్ |
| ఉత్తర మధ్య | అలహాబాదు |
| దక్షిణ మధ్య | సికింద్రాబాదు |
| ఆగ్నేయ | కోల్ కతా |
| నైరుతి | బెంగుళూరు |
| వాయువ్య | జైపూర్ |
| ఈశాన్య | గోరఖ్ పూర్ |
| తూర్పు కోస్తా | భువనేశ్వర్ |
| ఈశాన్య సరిహద్దు | మాలిగావ్ |







## జాతీయ రహదారులు

| రహదారి నం. | నుండి | – వరకు |
|---|---|---|
| 1 వ నం. జా. రహదారి | శ్రీనగర్ | – ఢిల్లీ |
| 2 వ నం. జా. రహదారి | ఢిల్లీ | – కోల్ కతా |
| 3 వ నం. జా. రహదారి | ఆగ్రా | – ముంబై |
| 4 వ నం. జా. రహదారి | ముంబై | – చెన్నై |
| 5 వ నం. జా. రహదారి | చెన్నై | – కోల్ కతా |
| 6 వ నం. జా. రహదారి | కోల్ కతా | – ముంబై |
| 7 వ నం. జా. రహదారి | వారణాశి | – కన్యాకుమారి |
| 8 వ నం. జా. రహదారి | ఢిల్లీ | – ముంబై |
| 9 వ నం. జా. రహదారి | ముంబై | – విజయవాడ |